

## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం
**ఆదాయం: 8 వ్యయం: 14**
**రాజపూజ్యం: 4 అవమానం: 3**

**చైత్రం:** ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉన్నది. అయితే రాహువు, శని మార్పు వల్ల కొన్ని విషయాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు. ఆదాయం పెరుగుతుంది.

**వైశాఖం:** ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. స్నేహితులు, బంధువు లతో పనులు నెరవేరుతాయి. మంచి–చెడు మిశ్రమంగా ఉంటుంది. వ్యాపార విస్త రణ వాయిదా వేసుకోవడం మంచిది.

**జ్యేష్ఠం:** ప్రయాణాల వల్ల కొన్ని పనులు నెరవేరినప్పటికీ, వృథా ఖర్చులు ఉంటాయి. కుటుంబ పెద్దల సలహాలు పాటించండి. ఊహించని ఖర్చులు ముందుకు వస్తాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

**ఆషాఢం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కుటుంబంలో అందరి సహ కారం లభిస్తుంది. ఉత్సాహంతో పనులు చేస్తారు. అప్పుల బాధ తప్పుతుంది. బాధ్యతలను చాకచక్యంగా నిర్వహిస్తారు. కొత్తగా పరిచయమైన వ్యక్తులతో పనులు నెరవేరుతాయి.

**శ్రావణం:** సహోద్యోగులతో వైరం ఏర్పడవచ్చు. సంయమనంతో వ్యవహరిం చండి. అధికారుల ఒత్తిడి వల్ల మనశ్శాంతి కరువవుతుంది. బదిలీ అవకాశం ఉంది. ఖర్చుల నియంత్రణ అవసరం.

**భాద్రపదం:** అన్ని విషయాల్లో అనుకూల వాతావరణం ఉంటుంది. పెద్దల సహ కారం లభిస్తుంది. నలుగురికి సాయపడే పనులు చేస్తారు. నిర్మాణ కార్యక్రమాలు, భూముల కొనుగోలుపై మనసు నిలుపుతారు.

**ఆశ్వీయుజం:** వివాహాది శుభకార్యాల ప్రయత్నాలు ఫలిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం. కొత్త వ్యక్తులతో పరిచయాల వల్ల ఇబ్బందులు ఎదురవ్వొచ్చు. రాజకీయ నాయకులకు మంచి సమయం.

**కార్తీకం:** వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. అధికారులు పనితనాన్ని గుర్తి స్తారు. పలుకుబడి పెరుగుతుంది. ఆదాయం పెరుగుతుంది. అవసరాలకు సరిపడా డబ్బు చేతికి అందుతుంది.

**మార్గశిరం:** తలపెట్టిన పనులు నిర్ణీత సమయంలో పూర్తవుతాయి. ఉద్యోగులకు అధికారుల నుంచి ఒత్తిడి ఉంటుంది. తోటివారి విమర్శలతో ఇబ్బంది పడతారు. రాబడి బాగుంటుంది.

**పుష్యం:** విద్యార్థులకు అనుకూల సమయం. ఫలితాలు ఉత్సాహాన్ని రేకెత్తిస్తాయి. సమయానుకూల నిర్ణయాలతో విజయాలు సాధిస్తారు. పారిశ్రామికవేత్తలకు సిబ్బంది కారణంగా సమస్యలు ఎదురుకావొచ్చు.

**మాఘం:** ఈ మాసంలో గ్రహస్థితి మిశ్రమంగా ఉంది. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. సోదరులు, ఆత్మీయు లతో పనులు నెరవేరుతాయి

**ఫాల్గుణం:** ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. బయట సమస్యలు ఉంటాయి. తీర్థయాత్రలకు వెళ్తారు. వివాదాలకు దూరంగా ఉంటూ, చేసే పనిమీద మనసుపెట్టండి. ఆత్మీయులు, మిత్రులతో కొన్ని ప్రయోజనాలు చేకూరుతాయి.

***గురువు జన్మరాశి (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా ద్వితీయంలో ఉంటాడు. లాభంలో శని, వ్యయంలో రాహువు, ఆరింట కేతువు సంచరిస్తారు. గురువు, శని, కేతువు అనుకూల, రాహువు ప్రతికూల ఫలితాలు ఇస్తారు. దుర్గాదేవి ఆరాధన శుభప్రదం.***



## వృషభం

కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2 పాదాలు
**ఆదాయం: 2 వ్యయం: 8**
**రాజపూజ్యం: 7 అవమానం: 3**

**చైత్రం:** ఈ మాసంలో గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ఆదాయం పెరుగుతుంది. మానసికంగా సంతృప్తిగా ఉంటారు. విద్యార్థులకు అనుకూల సమయం. వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది.

**వైశాఖం:** ప్రారంభించిన పనులను ప్రణాళికా బద్ధంగా పూర్తిచేస్తారు. ఖర్చులు పెరుగుతాయి. నలుగురికి సాయం చేస్తారు. వివాదాలకు దూరంగా ఉంటారు. విందులు, వినోదాలకు హాజరవుతారు.

**జ్యేష్ఠం:** ఆత్మీయులు, మిత్రుల సహకారం లభిస్తుంది. అయితే కొత్త పరిచయా లతో జాగ్రత్త అవసరం. శ్రద్ధతో పనులు చేయాలి. ఉద్యోగులకు తోటివారితో స్నేహం పెరుగుతుంది. అధికారుల ఆదరణ పొందుతారు.

**ఆషాఢం:** వ్యాపారులు కొత్త లావాదేవీలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలం గడుపుతారు. ఉద్యోగంలో అనుకూల వాతావరణం ఉంటుంది. రావలసిన డబ్బు వస్తుంది.

**శ్రావణం:** వివాదాలకు దూరంగా ఉండండి. కళాకారులకు మంచి అవకాశాలు వస్తాయి. వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. సమాజంలో ఉన్నతస్థాయి వ్యక్తు లతో పనులు నెరవేరుతాయి.

**భాద్రపదం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడినా సకాలంలో పూర్తవుతాయి. విద్యార్థు లకు అనుకూలం. విదేశాలకు వెళ్లే అవకాశం ఉంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం.

**ఆశ్వీయుజం:** ఈ నెల మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. సహోద్యోగులతో సఖ్యత పెరుగుతుంది. సమయానుకూల నిర్ణయాలతో సత్ఫలితాలను పొందుతారు. పూర్వం కంటే ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

**కార్తీకం:** అనవసరమైన ప్రయాణాల వలన అలసట, వృథా ఖర్చులు ఉంటాయి. పిల్లల విషయంలో తీసుకున్న నిర్ణయాలు ఫలవంతంగా ఉంటాయి. విద్యార్థులు శ్రమించి, ఫలితాలను పొందుతారు. బంధువర్గం, స్నేహితులతో పనులు నెరవేరి నప్పటికీ, జాగ్రత్త అవసరం.

**మార్గశిరం:** ఇంట్లో అనుకూల వాతావరణం ఉంటుంది. పనిభారం పెరగడంతో అకాల భోజనం చేయాల్సి వస్తుంది. ఫలితంగా అనారోగ్య సూచన. తీర్థయాత్రలు, విహారయాత్రలు చేస్తారు. వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. నిర్మాణ పనులు చేపడతారు.

**పుష్యం:** ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఖర్చులు పెరుగుతాయి. బంధు మిత్రు లతో పనులు కలిసి వస్తాయి. వాహన, భూ లావాదేవీలు అనుకూలం. వ్యాపారు లకు భాగస్వాములతో అవగాహన పెరుగుతుంది. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సంయమనంతో పనులు సాధిస్తారు.

**మాఘం:** నలుగురిలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. వివాహాది శుభకార్యాలు ఫలిస్తాయి. వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండాలి. ఉద్యోగులకు పనిచేసే చోట ఆదరణ పెరుగుతుంది. కొత్త వస్తువులు కొను గోలు చేస్తారు

**ఫాల్గుణం:** గతంలో నిలిచిపోయిన పనులు ప్రారంభిస్తారు. ప్రయాణాల మూలంగా అలసట, వృథా ఖర్చులు ఉంటాయి. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణ యాలు తీసుకుంటారు.

*** ఈ రాశివారికి గురువు వ్యయంలో (ఏప్రిల్ 31 వరకు), సంవత్సరం పూర్తయ్యే దాకా జన్మరాశిలో ఉంటాడు. రాజ్యంలో శని, లాభంలో రాహువు, పంచమంలో కేతువు సంచరిస్తారు. రాహువు, కేతువు అనుకూల ఫలితాలు ఇస్తారు. గురువు, శని మిశ్రమ ఫలితాలు ఇస్తారు. శివారాధన శుభప్రదం.**